# పాపము నుండి విముక్తి ఎలా లభించును?



హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని
మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్
అలైహిస్సలాతు వస్సలాం
అహ్మదియ్య ముస్లిం సంస్థ వ్యవస్థాపకులు

# పాపము నుండి విముక్తి ఎలా లభించును?

✡

**హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ**
**మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్**
**అలైహిస్సలాతు వస్సలాం**

✡

**అనువాదము**

హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్

✡

**ప్రచురణ**

నజారత్ నష్రో ఇషాఅత్
సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్

# گناہ سے نجات

کیوں کر مل سکتی ہے؟

Papamu Nundi Vimukti Ela Labhinchunu?

(Gunah se Najat kyunkar Mil sakti hai)

By

Hazrat Mirza Ghulam Ahmad alaihissalam,
the Promised Messiah and Mahdi

Urdu

Telugu Translation
By
Hafiz Syed Rasool Niyaz

First Edition : 2020
Copies : 500
Printed at : Fazl-e-Umar Printing Press Qadian
Published by : Nazarat Nashr-o-Isha'at,
Sadr Anjuman Ahmadiyya Qadian
Dist: Gurdaspur, Punjab, India,143516

ఇతర వివరాలకు సంప్రదించగలరు

www.alislam.org
www.ahmadiyyamuslimjamaat.in
Toll Free No: 1800-103-2131

# తొలి పలుకులు

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం అవతరణ ముఖ్య ఉద్దేశము దైవము జనుల మధ్య ఏర్పడిన అంతరమును తొలగించి విడదీయరాని సంబంధము ఏర్పరచుటయే. ఇందుకు వారు అనేక విధాలుగా జీవితాంతం అహర్నిషలు కృషి చేశారు. ఇందులో భాగంగానే ఈ కాలములో అందుబాటులోకి వచ్చిన ముద్రణ ఆవిష్కరణకు అనుగుణంగా ప్రయత్నిస్తు సుమారు 90 కంటే ఎక్కువ పుస్తకములను రచించారు. వాటిలోని ఒక ముఖ్యమైన పుస్తకము ఇది.

నేడు సమాజములో పెరుగుతున్న పాపములను ప్రస్తావిస్తు మసీహ్ శిలువపై మరణించారని నమ్మడంతో మానవులు పాపముల నుండి విముక్తి పొందలేరని ఆధారాలతో సహా నిరూపించారు. ఇస్లాం ఒక స్వచ్ఛమైన దైవ ధర్మమైనందున దీని వ్యాప్తికి ఖడ్గమును ఉపయోగించనవసరం లేదని ప్రస్తావిస్తు ఇస్లాం ఆరంభ కాలములో సంభవించిన ధర్మ యుద్ధములకు ఏర్పడిన పరిస్థితులను ఎంతో చక్కగా వివరించారు. ఆ కాలములో అమాయక ముస్లిములు ఏ విధంగా హింసలకు గురైనారో, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి మదీనాకు ఎందుకు వలస పోవలసి వచ్చిందో అనే అంశములను చాలా సంక్షిప్తంగా తెలిపారు.

మానవుడు పాపముల నుండి దూరమైనప్పుడే అల్లాహ్ తఆలా సామీప్యమును, ప్రీతిని పొందగలడు. మానవుడు పాపములను విడుచుటకు

అవసరమున్న ఒక ముఖ్యమైన విషయమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇందులో సూచించారు. మానవునికి బాహ్య విషయములలో గట్టి నమ్మకమున్నట్లే దేవుని ఉనికి, దేవుని శిక్ష, దేవుని అనురాగము పట్ల గట్టి నమ్మకము అవసరమని వారు తెలిపారు. ఇందుకు ఈ కాలములో దైవాదేశాను సారము అవతరించిన మసీహ్ మౌవూద్‌ను కూడ విశ్వసించినచో అల్లాహ్ తఆలా ప్రత్యేకంగా సహకరించునని కూడ సందేశమందించారు. నిస్సందేహంగా ఈ పుస్తకము నేటి కాలములో ప్రతి ఒక్కరికి ఉపయోగపడును. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ అనుమతితో ఈ పుస్తకము తెలుగు భాషలో ప్రచురించబడుతుంది.

దీనిని గౌ॥ హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ ఇంచార్జి తెలుగు డెస్క్ గారు తెలుగులో అనువదించారు. రివ్యూ కమిటి ఆధ్వర్యములో గౌ॥ ముహమ్మద్ అక్బర్ ఉపసంపాదకులు తెలుగు బదర్ వార పత్రిక, గౌ॥ ముహమ్మద్ జావేద్ ఇన్స్‌పెక్టర్ తెలుగు బదర్ వార పత్రిక గారలు పునఃపరిశీలించి ప్రూఫ్ రీడింగ్ చేశారు. ఈ పుస్తక ముద్రణలో సహకరించిన వారందరికి అల్లాహ్ తఆలా సత్ఫలితము నొసంగుగాక! ఆమీన్.

*హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్*
*నాజిర్ నష్రో ఇషాఅత్*
*ఖాదియాన్*

# హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం

**(రచయిత పరిచయం)**

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం 1835వ సంవత్సరంలో భారత దేశములోని ఒక చిన్న పట్టణము ఖాదియాన్‌లో జన్మించారు. బాల్యము నుండే వారు దైవారాధన, దుఆలు (ప్రార్థనలు), పవిత్ర ఖుర్ఆన్‌తో పాటు ఇతర గ్రంథముల పఠనములో నిమగ్నమై వుండేవారు. అప్పుడు నలు వైపుల నుండి ఇస్లాంపై దాడులు జరుగుతున్నందున దాని దయనీయ స్థితిని చూసి తీవ్ర కలతకు గురయ్యేవారు. ఇస్లాం రక్షణతో పాటు దాని బోధనలను స్వచ్ఛమైన రీతిలో ప్రపంచములో వ్యాపింపజేయుటకు వారు (అ) సుమారు 90 కంటే అధిక పుస్తకములను రచించారు. వేల సంఖ్య ఉత్తరములు వ్రాశారు. అనేక ధార్మిక సంభాషణలు, చర్చలు జరిపారు. మానవులకు సృష్టికర్తతో సంబంధమేర్పరచ గల ధర్మము ఇస్లామ్ మాత్రమే అని, ఇస్లాంను అనుసరించి మానవుడు ప్రవర్తనల పరంగా, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థాయికి చేరవచ్చునని వారు తెలిపారు.

చిన్నతనము నుండే వారు సత్య, దివ్య స్వప్నములతో పాటు దైవ సంభాషణలతో సత్కరించబడిరి. 1889వ సంవత్సరంలో అల్లాహ్ తఆలా అభీష్టము మేరకు బైఅత్ ప్రతిజ్ఞ పరంపరను ప్రారంభించి ఒక పవిత్ర సంస్థకు పునాది వేశారు. దైవ సంభాషణలలో క్రమంగా ప్రగతి

సంభవించెను. కావున ప్రపంచమంతటా వివిధ నామములతో గుర్తింపు పొందిన ప్రపంచ సంస్కర్త వాగ్దత్త తానేనని అల్లాహ్ తఆలా ఆదేశముతో ప్రకటించుకొనిరి. హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము అవతరించవలసిన మసీహ్, మహ్దీ తానేనని కూడ వారు ప్రకటించారు. ఇప్పుడు అహ్మదియ్య సంస్థ ప్రపంచ పటములోని 210 కంటే ఎక్కువ దేశములలో స్థిరంగా ఏర్పడినది.

1908వ సంవత్సరములో వారు పరమపదించిన తర్వాత పవిత్ర ఖుర్ఆన్, ఇస్లాం స్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారము వారి (అ) అవతరణ లక్ష్యమును పూర్తి చేయుటకు ఖిలాఫత్ (ఉత్తరాధికాధిత్వ) వ్యవస్థ ప్రారంభమయ్యెను. ప్రస్తుతం వారి (అ) ఐదవ ఖలీఫాగా, అహ్మదియ్య జమాఅత్ (సంస్థ) వర్తమాన ఇమామ్ (అంతర్జాతీయ అధినేత)గా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా విధులు నిర్వహిస్తున్నారు.

# పుస్తక పరిచయం

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి ఈ వ్యాసము రివ్యూ ఆఫ్ రిలీజియన్స్ ఉర్దు పత్రిక మొదటి సంచిక జనవరి 1902లో హుజూర్ పేరును ప్రస్తావించకుండానే ప్రచురితమైనది. రచన తీరు, వ్యాసములోని లోపలి అంశములు, ఇతరత్రా సాక్ష్యముల ఆధారముగా ఇది హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం రచించిన వ్యాసమని నిరూపితమగు తున్నది.

రివ్యూ ఆఫ్ రిలీజియన్స్ ఆంగ్ల పత్రిక మొదటి సంచిక (1902 జనవరి 20)లో కూడ ఈ వ్యాసము ముద్రించబడెను. ఈ పత్రిక ముద్రించిన నాలుగు రోజుల తర్వాత అల్‌హకమ్ సంపాదకులు తమ పత్రిక 1902 జనవరి 24 నాటి సంచికలో రివ్యూ పవిత్ర గురించి ప్రస్తావిస్తు "పత్రిక వ్యాసములు ఎలా ఉన్నాయి?" అనే శీర్షికన ఇట్లు వ్రాశారు. ఇవి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం కలముతో రచించబడినవి. కావున వాటి గురించి చర్చించే అవసరము లేదు" అని వ్రాశారు. అనంతరం పత్రికలో ప్రచురించబడిన వ్యాసముల పూర్తి పట్టికను పొందుపర్చిరి. అందులో మూడవ క్రమ సంఖ్యలో ఈ వ్యాసమును ప్రస్తావించారు. వారింకా ఇట్లు వ్రాసిరి. "ప్రచురించబడిన మొదటి సంచికలోని పై వ్యాసములన్నియు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం రచించినవే."

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ అనుమతితో ఈ వ్యాసము మొదటి సారి రూహాని ఖజాయిన్ సంపుటి 18లో చేర్చబడినది.

*సయ్యద్ అబ్దుల్ హై*
*నాజిర్ ఇషాఅత్*

بسم الله الرحمن الرحيم

نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ

# పాపము నుండి విముక్తి ఎలా లభించును

ఈ పుస్తకములో మేము ప్రపంచానికి తెలుపదలచినదేమనగా మన ఈ కాలము ప్రాపంచిక విషయములో ఎంత అభివృద్ధి చెందినదో ఆధ్యాత్మిక విషయములో అంతే క్షీణించినది. తుదకు పవిత్రమైన నిజములను స్పృశించేందుకు భరించే విధముగా ఆత్మలు లేవు. వాస్తవానికి మానవులను గమనించినచో గుప్తముగా ఒక ఆకర్షణ వారిని క్రిందికి లాగుచున్నట్లు ఋజువగుచున్నది. వారు అనుక్షణం ఒక నరక కూపము వైపు వెళ్తున్నారు. మరో రకంగా దానిని అస్ఫలుస్సాఫిలీన్ (పాతాళము) అనవచ్చును. శక్తి సామర్థ్యములపై ఒక విప్లవము ఏర్పడినది. అదేమనగా ఆధ్యాత్మికంగా అతి ద్వేషించదగ్గ, అసహ్యించదగ్గ వస్తువులను గొప్పగా ప్రశంసిస్తున్నారు. ఒక ఆకర్షణ తనను క్రిందికి తీసుకొని పోవునట్లు ప్రతి ప్రాణి భావిస్తున్నది. ఈ ఆకర్షణల వినాశపూరిత ప్రభావముల వల్లనే అధిక మొత్తంలో ప్రజలు నాశనమైనారు. పవిత్రమైన సత్యములను అవహేళన, ఎగతాళితో చూస్తున్నారు. దైవ రూపులుగా మారుటను పనికిమాలిన విషయముగా భావిస్తున్నారు. భూమిపై నున్న ప్రాణులందరు ప్రాపంచికము వైపు మోకరిల్లినట్లు కనిపింతురు. వాస్తవానికి ఒక అదృశ్య ఆకర్షణ శక్తి వలన నిస్సహాయులుగా విధిలేని స్థితిలో యున్నారు. ఇది ప్రపంచ వ్యవహారమంతయు ఆకర్షణతో కొనసాగు తున్నదని మేమింతకు

ముందు చెప్పిన విషయమే. ఏ కోణములో నమ్మక శక్తి ఎక్కువ యుండునో అది మరో కోణమును తన వైపు ఆకర్షించును. ఒక ఆకర్షణను ఆ ఆకర్షణ కంటే చాలా మహత్తర, బలమైన ఆకర్షణయే నిలువరించగలదను తత్వము సరియైనదే. కనుక ఈ ప్రపంచము ఈ అథమ ఆకర్షణతో ప్రభావితమై క్రిందికి ఆకర్షింప బడుతున్నది. ఆకాశము నుండి ఒక శక్తివంతమైన ఆకర్షణ ఏర్పడి వ్యతిరేక కోణపు (మానవుల) నమ్మకమును పెంచనిదే ఇది పైకి వెళ్లడం నిరాశయే అగును. అనగా మానసిక దుష్కర్మలలో కనిపిస్తున్న లాభములు, ఆనందములను మించి అల్లాహ్ తఆలా ఆదేశములలో గల లాభములు కనిపించవలెను. సూర్యుడైన వర్తమాన ఇమామ్ (అవతారుని) ద్వారా మాత్రమే ఈ నమ్మకపు కాంతి ఆకాశము నుండి వచ్చును. అందుకే ఆ ఇమామ్‌ను గుర్తించకపోవడం మూర్ఖత్వపు మరణమును పొందుటయే. ఈ సూర్యుని నుండి కాంతిని పొందనని చెప్పు వ్యక్తి అల్లాహ్ తఆలాచే కొనసాగుతున్న చట్టమును ఉల్లఘించడమే అగును. సూర్యుడు లేనిదే కనులు చూడగలుగుట సాధ్యమేనా ? వాస్తవానికి కనులలో కూడ ఒక కాంతి ఉన్నను సూర్యుడు అవసరమే. ఆకాశము నుండి దిగి భూమిని ప్రకాశవంతము చేయు సూర్యుడు నిజమైన కాంతి. అది లేనిదే కనులు గ్రుడ్డివే. ఈ ఆకాశ కాంతి ద్వారా ఏ వ్యక్తికి నమ్మకము కలుగునో అతనికి పుణ్యము వైపు ఆకర్షణ కలుగును. ఈ ఆకాశ ఆకర్షణ భూమి ఆకర్షణ మధ్య యుద్ధము జరగడం సహజమే. ఎందుకనగా ఈ దశలో ఒక ఆకర్షణ పుణ్యము వైపు ఆకర్షించగా రెండవది పాపము వైపు ఆకర్షించును. ఒకటి తూర్పు వైపు నెట్టగా మరొకటి పడమర వైపు నెట్టును. రెండింటిలో అత్యంత బలమైన ఆకర్షణలు యున్నచో ఈ రెండింటిలో భీకర పోరు జరుగును. వాస్తవానికి వీటి ప్రాపంచిక ప్రగతి గొప్పగా యుండకపోవడం విధితమే. భూమి ప్రగతి అతి గొప్ప స్థాయికి చేరినట్లు మీరు చూచినప్పుడు ఆకాశ అభివృద్ధి రోజులు ఇవేనని మీరు అర్థము చేసుకోవచ్చును. ఆకాశములో కూడ ఆధ్యాత్మిక ప్రగతికి సన్నాహాలు

జరుగుతున్నట్లు, భూ ఆకర్షణతో యుద్ధము చేయదలచిన ఆకర్షణ అక్కడ కూడ మొదలైనదని నమ్మగలరు. భూమి తీవ్ర నిర్లక్ష్యము, పాపములో ఘోరమైన ప్రగతి చెందడం వలన ఈ రోజులు ఎంతో భయంకరమైనవి. ఎందుకనగా ఆధ్యాత్మిక యుద్ధము కొరకు వాగ్దానములు చేయబడిన రోజులు ఇవే. సందేశహరులు వీటిని వివిధ సంజ్ఞలతో ప్రస్తావించారు. ఈ సామెతలో ఆకాశ దేవదూతలు, భూ దుష్టశక్తుల మధ్య ఒక అంతిమ యుద్ధము జరిగిన అనంతరం ప్రపంచము అంతమగునని కొందరు తెలిపిరి. తమ మూర్ఖత్వము, అవగాహనరాహిత్యం వలన కొందరు ఈ యుద్ధమును ఖడ్గము, తుపాకీతో చేయబడు బాహ్య యుద్ధమని భావించిరి. కాని వారు పొరబడినారు. తమ అవివేకము, బుద్ధిహీనత వలన ఆధ్యాత్మిక యుద్ధమును బాహ్య యుద్ధముగా పేర్కొన్నారు. సారాంశమేమనగా భూ అంధకారము ఆకాశ కాంతి మధ్య ఈ రోజులలో భీకర యుద్ధము కొనసాగుతున్నది. ఆదమ్ (అ) నుండి మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వరకు దైవ సందేశహరులందరు ఈ యుద్ధము గురించి సూచించారు. ఈ యుద్ధ సైనికుల రెండు విభిన్న నామములు తెలుపబడినవి. ఒకరు సత్యమును దాచి పెట్టే వారు కాగా మరొకరు సత్యములను బహిర్గతము చేసే వారు. మరో రకంగా చెప్పాలంటే ఆకాశము నుండి కాంతివంతమైన దేవదూతలతో అవతరించు వ్యక్తులు మీకాయీల్ ప్రతిరూపము కాగా మరొక భూమి నుండి షైతాన్ అంధకారములను తీసుకొని ప్రత్యక్ష్యమగు వ్యక్తులు ఇబ్లీస్ ప్రతిరూపముగా యుందురు. భూ సైన్యము అన్ని విధాలా సిద్ధముగా యున్నట్లు, ఆయుధములు ధరించి నిలబడినట్లు, తమ పని చేస్తున్నట్లు ఇప్పుడు మనము చూస్తున్నాము. చాలా వరకు చేశారు కూడ. కనుక సహజముగా ఈ పుణ్య కోరిక ఏర్పడును, ఆకాశ ప్రభుత్వము కూడ ఈ సన్నాహాల పట్ల నిర్లక్ష్యముగా లేదని సరియైన బుద్ధి కూడ సాక్ష్యమిచ్చును. ఆ ప్రభుత్వము తన అలవాటు మేరకు బాహ్య అల్లరి, ఆందోళనను ఇష్టపడదు. ప్రజలకు తెలియకుండానే అనేక చర్యలు

లోలోపలే చేపట్టును. అప్పుడు ఆకాశములో ఒక చిహ్నము ఏర్పడును. భూమిపై నున్న ఒక ప్రకాశవంతమైన గోపురం, చాలా తెల్లదైన, ప్రకాశిస్తున్న ఆ కాంతి ఆ గోపురంపై పడును. అనంతరం ఆ గోపురం ప్రపంచమంతటిని ప్రకాశింపజేయును. ఈ సంక్షిప్త వాక్యమును వివరించవలసిన అవసరమున్నది. వివరణ ఏమనగా అల్లాహ్ తఆలా ఆధ్యాత్మిక పరంపర బాహ్య పరంపరను పోలియుండును. కాని కొన్ని విషయములలో అందులో విచిత్ర విశిష్టతలు కూడ యుండును. అవి బాహ్య పరంపరలో స్పష్టముగా కనిపించవు. వాటిలో ఒక విశిష్టత ఏమనగా నీచ ఆకర్షణ తన పనిని మొదలు పెట్టినప్పుడు అది ఆకాశ ఆకర్షణనకు పూర్తిగా విరుద్ధమైనను ఆకాశ ఆకర్షణ సహజ ఆశయముతో ఏర్పడడం మొదలగును. ప్రపంచపు చివరి కాలములో ఈ ఆకర్షణలు అతిగా వీచినప్పుడు ఈ రెండింటిలో యుద్ధము జరగవలసియుండెను. ఎందుకనగా అభివృద్ధి కొరకు ఎదుటి పక్షమును అంతము చేయవలసి యుండును. ఒక సందర్భము, సమయమున ఇరువురు సమాన స్థాయి కలిగియున్నప్పుడు ఇటువంటి ఇరువురు వ్యక్తులు యుద్ధము చేయకుండా యుండలేరు. ఎందుకనగా ప్రతి విషయము దైవ సందేశహరుల గ్రంథములలో భవిష్యవాణిగా ప్రస్తావించబడెను. ఇంకా వివేకము కూడ దీనినే కోరును. రెండు వ్యతిరేక, బలమైన ఆకర్షణముల మధ్య పోటీ జరిగినప్పుడు ఒకటి రెండవ దానిని అంతమొందించును లేదా రెండు కూడ నాశనమగుట తప్పని సరి అగును. ఈ యుద్ధము గురించి సందేశహరుల గ్రంథములలో ఇట్లు ప్రస్తావించబడెను. హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం తరువాత వెయ్యి సంవత్సరములు గడవగా సందేశహరుల భవిష్యవాణి ప్రకారము షైతాన్ బంధించబడగా నీచ ఆకర్షణము భూమిపై తన శక్తిని ఉపయోగించడం మొదలు పెట్టెను. ఇస్లాం తన పవిత్ర సూత్రముల విధముగా క్షీణత వైపు ఆకర్షితమైన కాలము ఇదే. దాని ఆధ్యాత్మిక ప్రగతి నిలిచిపోయెను. దాని బాహ్య విజయములు కూడ అంతమయ్యెను. షైతాన్ బంధించబడు

రోజులలో అది జన్మించెను. ప్రవక్తలందరే కాక విద్యావంతుడైన యుహన్నా సాక్ష్యమిచ్చిన విధముగా తప్పక ఇటులనే జరగవలసి యుండెను. షైతాన్ విడుదల కాగానే క్రీ.శ. 1000 సంII ల తరువాత దాని క్షీణత మొదలైనది. ముందుకు కదల లేకపోయినది. అప్పుడు షైతాన్ చర్యలు పలు విధాలుగా ప్రారంభమైనవి. భూమిపై ఈ మొక్క పెరుగుతూ పోయినది. దీని శాఖలు తూర్పులో వ్యాపించగా కొన్ని పడమరలోని చివరి జనావాసాల వరకు వ్యాపించినవి. కొన్ని దక్షిణము, మరి కొన్ని ఉత్తరము వైపు దూసుకెళ్లినవి. షైతాన్‌ను బంధించే కాలము వెయ్యి సంవత్సరములుండెను. బాహ్య సంఘటనలు దీనిని ధృవీకరించినట్లే ప్రవక్తల భవిష్యవాణీల ప్రకారము షైతాన్ విడుదలయ్యే కాలము కూడ వెయ్యి సంవత్సరములే. హిజ్రి 14వ శతాబ్దములో అది పూర్తి అగును. కాని ఈ వెయ్యి సంవత్సరములు అల్లాహ్ లెక్క ప్రకారము అనగా చంద్ర కాలమాన ప్రకారము అల్లాహ్ తరపున యూదులకు, ముస్లిములకు భవిష్యవాణీల సమయమును గుర్తించుటకు ఇదే లెక్క నేర్పించబడెను. సూర్య కాలమాన ప్రకారము లెక్కించుట మానవుల దురాచారము. ఇది పవిత్ర పుస్తకముల ఆశయమునకు విరుద్ధమైనది. కనుక ఈ విధముగా షైతాన్‌కు లభించే గుడువునకు మనమున్న ఇవే అంతిమ రోజులు. ఒక రకంగా గడిచిపోయినవని భావించుము. ఎందుకనగా వెయ్యి సంవత్సరముల చివరి దశ గల హిజ్రి శతాబ్దము పూర్తి అయినది. అంతేకాక అందులోని 19 సంవత్సరములు కూడ గడిచిపోయినవి. స్వాతంత్ర్యము, ప్రభుత్వము తన నుండి తిరిగి లాక్కొనబడుటను షైతాన్ ఇష్ట పడడం లేదు. విధి లేని స్థితిలో రెండు ఆకర్షణలలో యుద్ధము జరుగును. ఇది ఆది నుండి నిర్ణయించబడెను. అల్లాహ్ వాక్యము తప్పి పోవడం అసాధ్యమే. ఈ రోజుల గురించి గల మరో సాక్ష్యమేమనగా ప్రపంచ ఆరంభము నుండి అనగా ఆదమ్ అవతరణ నుండి నేటి వరకు ద్వితీయ ఆదమ్ జన్మించవలసిన (6) ఆరవ వెయ్యి సంవత్సరముల కాలము కూడ గడిచి పోయినది. ఎందుకనగా ఆరవ

రోజు ఆదమ్ పుట్ట వలసిన రోజు. అల్లాహ్ పవిత్ర గ్రంధముల ఆధారముగా వెయ్యి సంవత్సరములు ఒక్క రోజుతో సమానం. కనుక అల్లాహ్ పవిత్ర వాగ్దానముల ప్రకారం ఆ ఆదమ్ జన్మించినట్లు నమ్మవలసి యుండును. అతనింకా గుర్తించబడలేదు. అల్లాహ్ తరపున ఆ ఆదమ్ ప్రాంతము పడమర కాక తూర్పును సూచించినట్లుగా కూడ నమ్మవలసి యుండును. ఎందుకనగా తౌరాత్ 2వ అధ్యాయములోని 8వ సూక్తి ఇట్లు నిరూపించును. ఆదమ్‌నకు తూర్పులో ఒక స్థానము కేటాయించబడెను. కనుక ఈ ఆదమ్ కూడ తూర్పు దేశములో బహిర్గతము కావలసియుండెను. ప్రథమ చివరలో ప్రాంతము పరంగా పోలిక యుండును. నాస్తిక శక్తి ఆవహించనిచో దీనిని అంగీకరించకపోవడానికి ముస్లిములకు విధి లేని విధముగానే క్రైస్తవులకు కూడ తప్పదు. యదార్థమును అర్థము చేసుకొనుటకు ఎలాంటి ఇబ్బందులు మిగల లేదు. అంధకారము, జ్యోతి మధ్య యుద్ధము జరుగు కాలము ఇదేననుటలో సందేహము లేదు. అంధకారము తీవ్ర స్థాయికి చేరినది. ఆకాశము నుండి కాంతి అవతరించనిదే ఈ అంధకారముపై విజయము సాధించే ఆశలు లేవు. అంధకారము గట్టిగా ఆవహించిన విషయములో అనుమానము లేదు. సత్యపు బలహీన మృత్యువు దీపము ఆరిపోవుటకు సిద్ధముగా యున్నది. నామమాత్రపు విశ్వాసములు, ఆచారపరమైన బోధన, నామమాత్రపు ప్రార్థనలు తప్పిపోయిన ఈ కాంతిని తిరిగి వెలిగించలేవు. ఒక అంధుడు మరో అంధునికి దారి చూపించగలడా? అంధకారమును అంధకారము దూరము చేయగలదా? ఎట్టి స్థితిలో సాధ్యము కాదు. ఆ ఆకాశ కాంతి అవతరించుటకు భూమి సిద్ధమై నీచుల స్థాయి నుండి పై స్థాయికి చేరిన ఒక నూతన గోపురం అవసరమున్నది. తద్వారా ప్రపంచము ఆ కాంతి నుండి ప్రకాశించుటకు ఆకాశ దీపమును దానిపై పెట్టవచ్చును. ఎందుకనగా దీపమును ఎత్తైన ప్రదేశములో పెట్టనిచో దాని కాంతి సుదూరము వరకు ఎలా వ్యాపించును. గోపురము ఏమిటి అనే విషయము మీకు చెప్పవలసి యున్నది. సంపూర్ణ మానవునికి లభించిన ఆకాశ కాంతికి

అర్హత సాధించిన పవిత్ర ఆత్మ, పరిశుద్ధ ధైర్యశాలికి ప్రతిరూపమైనది. గోపురపు అర్థములో ఈ విషయము కూడ గలదు. గోపురపు ఎత్తు అనగా ఆ సంపూర్ణ మానవుని ధైర్యము. గోపురపు దృఢత్వము అనగా ఆ సంపూర్ణ మానవుని స్థిరత్వము. వివిధ రకాల పరీక్షల సమయమున అతడు ప్రదర్శించును, అతని తెల్లదనము అనగా అమాయకత్వము తుదకు బహిర్గతమగును. ఇదంతా జరిగిన తరువాత అనగా అతని గొప్ప ధైర్యము, గొప్ప స్థిరత్వము, మిక్కిలి సహనము, నిలకడ, నిదర్శనములతో అమాయకత్వము ప్రకాశిస్తున్న గోపురము వలె బహిర్గతమగును. అప్పుడు అతని వైభవము బహిర్గతమగు సమయము వచ్చును. ఆపదలతో కూడిన అతని మొదటి అవతరణ ముగించును. అప్పుడు ఆ ఆధ్యాత్మికత దైవ వైభవమును అలంకరించుకొని గోపురము వలె నిలిచిన ఈ వ్యక్తిపై అవతరించును. అప్పుడు అల్లాహ్ తఆలా అనుమతితో దైవ ప్రభావములు అతనిలో పుట్టును. ఇదంతా ద్వితీయ అవతరణలో జరుగును. మసీహ్ మౌవూద్ ప్రత్యేక అవతరణ ఈ వాస్తవమునకు సంపూర్ణ ప్రతి రూపమే. మసీహ్ మౌవూద్ గోపురము వద్ద అవతరించునని ముస్లిములలో కథనములు గలవు. అవతరించుట అనగా వైభవముగా అవతరించుటయే. అది దైవ స్వరూపముగా యుండును. అంతకు ముందు అది భూమిపై లేకుండెనని దీని అర్థము కాదు. కాని అల్లాహ్ తఆలా విధించిన సమయము రానంత వరకు దానికి ఆకాశముతో సంబంధము యుండవలెను. ఆధ్యాత్మిక విషయములను గుర్తుండేటట్లు చేయుటకు వాటిని శారీరక రూపంలో పుట్టించుట అల్లాహ్ తఆలా పద్ధతే. బైతుల్ ముఖద్దస్ చర్చి, మక్కా ముఅజ్జమాలోని ఖానా కాబా రెండు కూడ ఆధ్యాత్మిక వైభముల ప్రతిరూపమే. అందుకే మసీహ్ మౌవూద్ గోపురం పైనా లేదా గోపురం వద్ద ఆదమ్‌నకు తూర్పున స్థానమివ్వబడినట్లే దమాస్కస్‌నకు తూర్పున గల దేశములో అవతరించునని ఇస్లాం శాసనములో భావించనైనది. ఈ వైభవోపేతమైన అవతరణ కంటే ముందు

బాహ్యా గోపురం కూడ నిర్మించడంలో అభ్యంతరమేమి లేదు. వాస్తవానికి మసీహ్ మౌవూద్ వైభవ ఆగమనము కొరకు అదొక చిహ్నమగునని అతని ఆగమనము కంటే ముందే అది నిర్మించబడునని హదీసులలో భవిష్యవాణి గలదు. మసీహ్ మౌవూద్ ఆగమనము రెండు రకాలుగా యుండునని నిర్ణయించబడినది. వివిధ రకాల ఆపదలు, విభిన్న రకాల బాధలతో కూడిన మొదటిది సాధారణమైనది. ఈ రోజులు పూర్తి అయిన తరువాత వైభవ అవతరణ అగును. అంతకంటే ముందు ఒక గోపురమును సిద్ధము చేయుట అనివార్యము. ఈ వాస్తవమును చూపించుటకు ఒక బాహ్యా గోపురము కూడ యుండును, అది ఆధ్యాత్మిక గోపురమునకు ప్రతిరూపమగునని హదీసులలో కూడ ప్రస్తావన గలదు. అతడు వైభవముగా అవతరించక ముందే అతన్ని ప్రపంచము గుర్తు పట్టదు. ఎందుకనగా అతను ప్రపంచములోని వ్యక్తి కాదు. ప్రపంచము అతన్ని ప్రేమించదు. ఏ అల్లాహ్ తరపున అతను వచ్చినాడో అతనితో కూడ ప్రపంచానికి ప్రేమ లేదు. కనుక మొదటి అవతరణలో అతను హింసించబడుట, బాధకు గురి చేయబడుట. వివిధ రకాల ఆరోపణలు చేయుబడుట అనివార్యము. ఇస్లామీయు భవిష్యవాణీలలో ఇట్లు వ్రాయబడినది. ఆరంభములో మసీహ్ మౌవూద్ స్వీకరించబడడు. బుద్ధిహీనుల కుట్రలు అతని గురించి చాలా పెరిగిపోవును. హింసలు తీవ్ర స్థాయికి చేరును. తుదకు అతనిపై ఒక వ్యక్తి క్రూరమైన దాడి చేసి తాను ఎంతో పుణ్యము చేశానని భావించును. అతన్ని బాధించి తన ఈ చర్యతో అల్లాహ్‌ను ఆనంద పెట్టినట్లు భావించును. ఇలాగే జరుగును, అన్ని రకాల భూకంపములను అతను ఎదుర్కొనును. ప్రతి ఆపదను అతను ఎదురించును. తుదకు ఈ విషయములో అల్లాహ్ పద్ధతి పూర్తి అగును. అప్పుడు అతని వైభవ ఆగమన సమయము వచ్చును. చురుకైన హృదయములు కనులు తెరుచుకొనును. ఈ విషయమేమిటి? ఓటమికి గురి కాని ఈ అసత్యుడు ఎటువంటి వాడు? అల్లాహ్ సహాయము మాకు

లభించక అతనికి ఎందుకు లభిస్తున్నదని  వారు స్వయముగా ఆలోచింతురు. అప్పుడొక దైవదూత వారి హృదయములపై అవతరించి, ఇట్లు నచ్చ చెప్పును. మీ వెనుకడుగుకు కారణమైన హదీసులు, కథనముల లో గల భవిష్యవాణీలు తప్పక పూర్తి కావలసియున్నవి. వాటిలోని కొన్నిటి గురించి అనగా కొన్ని కల్పితమైనవి, తప్పుల తడక అగుట సాధ్యము కాదా? కొన్ని భవిష్యవాణీలు సామెత పరంగా పూర్తి అగుట సమంజసము కాదా? విషయములన్ని బాహ్య రూపముగా పూర్తి కావలెనని భావించిన తరువాత వారి ఆలోచనల ప్రకారము మొత్తము జరగక పోవడమే యూదుల దౌర్భాగ్యము, అవిశ్వాసమునకు కారణము కాదా? ఆ అల్లాహ్‌యే ఇప్పుడున్నప్పుడు, అదే అతని పద్ధతి అయినచో, ఆ పరీక్షయే మీకు కూడ ఎదురు కావడం ఎందుకు భావ్యము కాదు. ఆది నుండి జరగుతున్న ప్రకారము తుదకు ఈ ఆలోచనల వైపునకే సహజముగా మానవుల హృదయములు తిరిగి వచ్చును. ఈ కాలములో నిజమైన ధర్మము, సత్యతను వ్యాపింపజేయుటకు బాహ్య యుద్ధములు చేయు అవసరమున్నదనుట సరి కాదు. ఎందుకనగా సత్యత మూలములను బహిర్గతము చేయు శక్తి ఖడ్గమునకు లేదు. వాస్తవానికి అది వాటిని మరింత దాచిపెట్టును, సందేహాస్పదముగా చేయును. ఇటువంటి భావాలు కలిగిన ప్రజలు ఇస్లాం మిత్రులు కారు శత్రువులే. వారి స్వభావము అతిగా దిగజారి, క్షీణ దశలో వున్నది. వారు సాహసము కోల్పోయి వున్నారు. వారి హృదయము మూసివేయబడి, మెదడు కోల్పోయి, స్వభావములు చీకటిమయమై వున్నాయి. ఎందుకనగా వారీ విధంగా వ్యతిరేకులకు ఒక సరియైన విమర్శ చేయుటకు అవకాశమిస్తున్నారు. వారి అభిప్రాయము మేరకు ఇస్లాం తన అభివృద్ధికి ఖడ్గ యుద్ధముపై ఆధారపడి వున్నది. ఇది ఇస్లాంను కించపరచడమే అగును. ఎందుకనగా తన సత్యతను జ్ఞానపరమైన నిదర్శనములు లేదా మరో రకమైన సాక్ష్యములు లేదా ఆకాశ సంకేతములతో సులువుగా నిరూపించగల శక్తి ఏ ధర్మములో వున్నదో బలవంతముగా,

ఖడ్గముల బెదిరింపుతో తన సత్యమును నిరూపించవలసిన అవసరము ఆ ధర్మమునకు వుండదు. కాని ఇటువంటి స్వంత విశిష్టత లేని, తన బలహీనతను ఖడ్గముతో దూరము చేయు ధర్మము అసత్యమైనదనుటకు మరో నిదర్శనము అవసరము లేదు. దానిని అంతమొందించుటకు దాని ఖడ్గమే సరిపోవును.

ఇప్పుడు జిహాద్ (ధర్మ యుద్ధము) అవసరము లేనిచో ఇస్లాం మొదటి కాలములో ఖడ్గమును ఎందుకు ఉపయోగించారనే విమర్శ కొందరు చేస్తారు. ఇది విమర్శకుల స్వంత తప్పిదము. ఇది అవగాహన లేనందున ఏర్పడినది. ధర్మమును వ్యాపింపజేయుటకు ఇస్లాం బలవంతమును అస్సలు అనుమతించదనే విషయము వారికి తెలియదు. ఎంతటి నిషేధము పవిత్ర ఖుర్ఆన్‌లో గలదో చూడండి. ఇట్లు నుడివెను. لَآ اِكْرَاهَ فِي الدِّيْنِ (అల్ బఖరహ్-2:257) అనగా ధర్మములో నిర్భంధము వుండ కూడదు. మరి ఖడ్గము ఎందుకు పట్టుకొన్నారు. దీని వాస్తవమేమనగా ఎలాంటి నాగరికత, మర్యాద లేని అరబ్ క్రూరులు ఇస్లాంనకు, ముస్లిములకు బద్ధ శత్రువులైరి. దైవ ఏకత్వము, ఇస్లాం సత్యముల స్పష్టమైన నిదర్శనములతో వారి నోరు మూయించబడెను. మానవుడై రాళ్లను పూజించుట ఒక స్పష్టమైన తప్పిదమని, మానవత్వానికి విరుద్ధమని వారికి అర్థమయ్యే రీతిలో చెప్పినప్పుడు ఈ జ్ఞానవంతమైన విషయములకు వారెలాంటి సమాధానము ఇవ్వలేక పోయిరి. వారు సమాధానము చెప్పలేక పోయినప్పుడు తెలివిమంతులు ఇస్లాం వైపు ఆకర్షితులైరి. కావున సోదరులు పరస్పరం, తండ్రులు కుమారులతో విడిపోయిరి. అప్పుడు వారు తమ నిరాధార మతమును రక్షించుకొనుటకు మరో మార్గము కనిపించక కఠినాతి కఠినమైన శిక్షలతో ప్రజలను ఇస్లాంలో చేరకుండా నిలువరించ దలచిరి. పవిత్ర మక్కా నగరములో అబూ జహల్ వంటి మొదలగు నాయకులు ఇదే పద్ధతిని అవలంభించ సాగిరి. ఇటువంటి క్రూరమైన సంఘటనలు అనేకము మక్కాలో వ్యతిరేకులచే జరిగిన విషయము ఇస్లాం

ఆరంభ కాలపు చరిత్ర చదివిన వారికి తెలుసు. ఎందరో అమాయకులు హింసకు గురై హత్య చేయబడిరి. అయినను ప్రజలు ఇస్లాంలో ప్రవేశించుటను వీడ లేదు. ఎందుకనగా కొద్ది పాటి బుద్ధిమంతుడు కూడ విగ్రహారాధులకు పోటీగా ఇస్లాం ఎంతటి జ్ఞానము కలిగి, స్పష్టమైనదో అర్ధము చేసుకొనెను. ఇది కూడ విఫలమైనప్పుడు విధిలేక స్వయాన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చాలని నిర్ణయించుకొనిరి. కాని అల్లాహ్ తఆలా వారిని కాపాడి మదీనాకు తీసుకెళ్లెను. అయినను వారు హత్య చేయుటకు వెంబడించిరి. ఎట్టి పరిస్థితిలో తమ సంకల్పమును వీడదలచ లేదు. ఇటువంటి తప్పని పరిస్థితిలో ఆయా దాడులను ఎదుర్కొనుటకు, అక్రమంగా దాడి చేస్తున్న వారిని శిక్షించక మరో మార్గము లేకుండెను. కనుక ఇస్లాం యుద్ధములు మతమును వ్యాపింపజేయుటకు కాక ముస్లిముల ప్రాణాలను రక్షించుటకు చేయబడెను. అనాగరిక విగ్రహారాధులకు ధీటుగా ఇస్లాం తన దైవ ఏకత్వమును నిరూపించుటలో విఫలమగుతుండెనని ఏ బుద్ధిమంతుడు అంగీకరించును. రాళ్లను, వృక్షములను పూజించే, వివిధ రకములైన అపవిత్ర పనులలో నిమగ్నమై వున్న వారిని నిదర్శనముల రీత్యా ఇస్లాం ఎదుర్కోలేక ఖడ్గము చేత పట్టుకొనెనని ఏ వివేకవంతుడు ఒప్పుకొనును. అల్లాహ్ ఆశ్రయము కోరుకుంటున్నాను. ఈ ఆలోచనలు ఏమాత్రం సరియైనవి కావు. ఇటువంటి విమర్శలు ఇస్లాంపై చేసిన వారు అన్యాయమునకు పాల్పడుతు వాస్తవమును దాచి పెట్టారు.

ఈ హింసలో మౌల్వీలు భాగము పంచుకున్నారనే విషయము నిజమే. పాద్రీలు వీరి కంటే తక్కువేమి కారు. ఇస్లాంపై ఇటువంటి విమర్శలు చేసి అవివేక మౌల్వీల మాటలను అమాయక ప్రజల మెదడులో నాటినారు. మౌల్వీలు జిహాద్ గురించి తీర్మాణాలు వెళ్లడిస్తున్నారు, గొప్ప విద్యావంతులైన పాస్టర్లు కూడ ఇదే విమర్శ చేస్తున్నారు, కావున మన మతములో జిహాద్ ఆదేశము గలదని వారు మోసపోయారు. ఎంతో

విచారము. రెండు విభిన్న సాక్ష్యములతో ఇస్లాంపై ఈ విమర్శ చేయబడెను. పాస్టర్లు ఇటువంటి మార్గమును అవలంభించక నిజాయితితో సత్యమును అనుసరించి ఈ మౌల్వీలు అవివేకము, మూర్ఖత్వముతో తీర్మాణిస్తున్నారు, ఇస్లాం ఆరంభములో ఏ పరిస్థితి వలన జిహాద్ అవసరముండెనో ఆ పరిస్థితి ప్రస్తుతము లేదని చెప్పినచో జిహాద్ ఆలోచనే ప్రపంచము నుండి అదృశ్యమయ్యేది. కాని ఉద్రేకము ఎక్కువ తెలివి తక్కువ వున్నందున వాస్తవమును అర్థము చేసుకోలేదు.

అరబ్బులు అనేక హింసాత్మక చర్యలకు పాల్పడిన తర్వాత తమ అక్రమ రక్త పాతముల వలన అల్లాహ్ తఆలా దృష్టిలో మరణ శిక్షకు అర్హులైనారనే విషయము వాస్తవము. కావున వారందరు హతమార్చబడాలనే తీర్పు వెలువడెను. అయినను విశ్వసించినచో మరణ శిక్ష క్షమించబడునని చెప్పబడెను. బహుశాః అవివేకులు ఈ ఆదేశము వల్లనే అపోహకు గురైనారు. ఇది బలవంతము కాక మరణ శిక్ష పడినవారికి ఒక వెసులుబాటని వారికి తెలియదు. దీనిని బలవంతమని భావించుట కంటే పెద్ద పిచ్చితనము మరొకటుండదు. వారు అవిశ్వాసులైనందున కాక హంతుకలైనందున మరణ శిక్ష విధించబడిరి. వారు ఇస్లాం సత్యమును మంచిగా అర్థము చేసుకున్నారని దయామయుడైన అల్లాహ్‌కు తెలుసు. కావున మరణ శిక్ష విధించబడిన ఇట్టి నేరస్తులకు పాపములను క్షమింపజేసుకొనుటకు ఒక అవకాశమివ్వాలని అతని దయ, కరుణ భావించెను. కనుక ఎవరినైనా హతమార్చాలనే ఉద్ధేశము ఇస్లాంకు లేదని దీనితో కూడ తెలుసును. తమ హింసాత్మక చర్యల వలన మరణ శిక్ష విధించబడిన వారి క్షమాపణకు ఒక మార్గము కల్పించెను. ఆ కాలములో ఇస్లాంకు ఎంతటి కష్టములు ఎదురైనవనగా, ఎంతటి అసూయ పెరిగి వుండెననగా ఒక జాతి నుండి ఎవరైనా ఇస్లాంలో చేరదలచినచో అతడు హత్యకు గురయ్యే వాడు లేదా అతని ప్రాణము తీవ్ర ప్రమాదములో వుండెడిది, అతను జీవించుటయే భారమయ్యేది. ఇటువంటి పరిస్థితిలో

శాంతిని నెలకొల్పుటకు ఇస్లాం యుద్ధములు చేయవలసి వచ్చెను. ఈ రెండు స్థితులు తప్ప మరే స్థితిలో ఇస్లాం యుద్ధము పేరు లేవనెత్త లేదు. మతము కొరకు యుద్ధము చేయు ఉద్దేశము ఇస్లాంకు ఎన్నడు లేదు. విధి లేని పరిస్థితిలో మాత్రమే యుద్ధము చేసెను. కనుక ఆత్మ రక్షణ కొరకు, దాడిని ఎదుర్కొనుటకు మాత్రము ఇలా చేయవలసి వచ్చెను. అనంతరం బుద్ధిహీనులైన మౌల్వీలు ఈ సమస్యకు మరో రూపమిచ్చిరి. సిగ్గుపడాల్సిన క్రూరత్వమును తమ కొరకు గర్వకారణముగా భావించిరి. కాని ఇది ఇస్లాం తప్పిదము కాదు. మానవ రక్తమును పశువుల రక్తము కంటే హీనంగా భావించిన వారి స్వంత అవివేక ఫలితమే. ఇప్పటికి రక్తపాతముతో వారి మనసు నిండక ఒక హంతకుడగు మహ్దీ రాకకు నిరీక్షిస్తున్నారు. ఇస్లాం తన ప్రచారము కొరకు ఎల్లప్పుడు బలవంతము, నిర్బంధముపై ఆధారపడెనని జాతులన్నిటికి ఒక సాక్ష్యమివ్వదలచినారు. యదార్థమేమనగా ఇందులో ఇసుమంత కూడ సత్యము లేనే లేదు.

ఇస్లాం ఎదుర్కొంటున్న ఈ క్షీణతపై ప్రస్తుత మౌల్వీలు ఇంకా సంతృప్తి చెందలేదని నాకు తెలుస్తున్నది. ఇటువంటి విశ్వాసముల పట్ల పట్టుబట్టి మరింత పాతాళానికి ఇస్లాంను తీసుకెళ్లదలచిరి. ఇస్లాం ఇలాంటి నిందలు, ఆరోపణలకు గురి కావడం నిశ్చయముగా అల్లాహ్‌కు ఇష్టము లేదు. ఇస్లాం తమ సంఖ్యను పెంచుకొనుటకు ఆరంభ కాలముతో పాటు తర్వాతి కాలములో కూడ ఖడ్గము పట్టుకొనెననే అభిప్రాయముపై అవివేక వ్యతిరేకులు ఇప్పటి వరకు వుండుటయే మహా ఎక్కువ. ఈ తప్పిదమును మరింత దృఢంగా కొనసాగించే బదులు మనసుల నుండి తొలగించు సమయమిది. ముస్లిం మౌల్వీలు ఏకగ్రీవంగా అజ్ఞాన ముస్లిముల మనసు నుండి ఈ తప్పిదమును తొలగించినచో నిస్సందేహంగా జాతిపై ఒక పెద్ద ఉపకారము చేసినట్లగును. తద్వారా ఇదే కాక వారి వలన ఇస్లాం విశిష్టతల ఒక గొప్ప విషయము ప్రజలకు తెలియును. మత విద్వేషకులు తమ పొరపాట్ల వలన ఇస్లాం గురించి కలిగి వున్న అసహ్యతలన్ని

దూరమగును. తదనంతరం వారి చూపులు పవిత్రమై అతి త్వరలో ఈ ప్రకాశవంతమైన చెలిమ నుండి ప్రయోజనము పొందుదురు. రక్తపిశాచి వద్దకు ఎవరు రారనే విషయము విధితమే. ప్రతి ఒక్కరు అతనితో భయపడుదురు. ప్రత్యేకంగా పిల్లలు, మహిళలు అతనిని చూచి వణికిపోతారు. అతడొక పిచ్చివాని వలె కనిపించును. అతడు వీరుని అవతారమెత్తుటకు రాత్రి పూట లేచి అతనిని హత్య చేయవచ్చునని పర మతస్తుడు అతని వద్ద రాత్రి గడుపుటకు సైతం సందేహించును. ఎందుకనగా ఇటువంటి పుణ్యముల ఆలోచనతో కొందరు అజ్ఞాన ముస్లిములు అక్రమంగా హత్య చేసి మేము మా ఈ ఒక్క చర్యతోనే స్వర్గమును పొందామని, స్వర్గ వరములన్నిటికి అర్హులైనామని భావిస్తారు. పరమతస్తులు ముస్లిముల పొరుగున నివసించుటకు భయపడుట ఎంతటి సిగ్గుచేటు. అవకాశము వచ్చినచో ఈ జాతి వారు మాతో సత్ప్రవర్తనతో వ్యవహరిస్తారనే సంతృప్తి వారికెన్నడు కలుగదు. ముస్లిముల ఈ రహస్య విశ్వాసముల వలన పరమతస్తుడైన ఒక వ్యక్తి తీవ్ర భయాందోళనకు గురగు ఇటువంటి సంఘటనలు తరచుగా సంభవిస్తుంటాయి.

నేను ఇటువంటి ఒక దృశ్యమును చూచితిని. ఇది 1901 నవంబర్ 20 నాటి సంఘటన. ఇక్కడ మన ఖాదియాన్‌నకు ఒక ఆంగ్లేయుడు వచ్చెను. మన సంస్థలోని చాలా మంది అప్పుడు గుమికూడిరి. ఏదో మతపరమైన అంశము చర్చించడం మొదలు పెట్టగా అతడు ఒక ప్రక్కన నిలబడెను. అప్పుడు అతనిని అతి గౌరవము, వినయముతో పిలిచి తమ వద్ద కూర్చొనబెట్టిరి అతడు ఒక ఆంగ్ల పర్యాటకుడని, అతడు అరబ్ దేశమును కూడ దర్శించాడని, మన సంస్థ కొన్ని చిత్రములు తీసుకొనుటకు ఆశిస్తున్నాడని తెలిసినది. కావున అతని పనిలో అతనికి సహకరించబడెను. అతనికి అతిథి మర్యాదలు చేయుటకు కొన్ని రోజులు మా వద్ద విడిది చేయాలని మనవి చేయబడెను. కాని అతడు భయపడు తుండెను. ఎందుకనగా క్రైస్తవులను అతి కిరాతకంగా చంపిన అనేక

ముస్లిములను నేను చూచినానని అతడు చెప్పెను. బగ్దాద్‌లో ఇటువంటి అతి క్రూరంగా సంభవించిన  కొన్ని సంఘటనలు అతడు వినిపించెను. అహ్మదియ్య సంస్థ అనబడు మేము ఇటువంటి విశ్వాసములతో దూరముండుటయే కాక ఇలాంటి వ్యక్తులను మేము ద్వేషిస్తామని, మానవ హక్కుల గురించి ఈ సంస్థ చేపట్టవలసిన కార్యములలో ఒకటి ఇస్లాంలో వున్నటువంటి ఇలాంటి ఆలోచనలను దూరము చేయుట అని అతనికి ఎంతో మర్యాద, మృదుభాషలో చెప్పబడెను. అప్పుడతని మనస్సుకు శాంతి కలిగెను. కావున అతడు ఆనందముతో ఒక రాత్రి మా వద్ద విడిది చేసెను.

ఈ సంఘటన తెలుపు ఉద్దేశమేమనగా ముస్లిముల పూర్తిగా నిరాధారమైన ఇటువంటి విశ్వాసములు ఇతర మతస్తులకు చాలా నష్టము కలిగించెను. వారి హృదయములలో అపోహ, ద్వేషము పుట్టెను. ముస్లిముల నిజమైన ఉదాసీనత గురించి వారి నమ్మకము సడలిపోయెను. కొంచెం మిగిలినా ఇస్లాం సూత్రములను పాటించుటకు శ్రద్ధ చూపని మౌల్వీల తరహా జీవితము గడపని వారి పట్ల మిగిలెను. ముస్లిముల పట్ల ఇంతటి అపనమ్మకములు పెరిగినవి. ఇలా పెరుగుటకు స్వయాన ముస్లిములే కారకులైనారు. ఇలాంటి ఉలమాలు, వారి అనుచరులు ప్రపంచమును ఇస్లామీయ శుభములతో దూరము చేశారు. ఇంతకంటే మించిన పాపము మరొకటి ఏముండును. ఖడ్గమును ఉపయోగించనిదే తమ బోధన వైపు ప్రజల హృదయములను ఆకర్షించలేని మతము దేవుని మతము కాగలదా? తన స్వంత విశిష్టత, శక్తితో, పదునైన నిదర్శనములతో ఖడ్గము వలె పని చేయు మతమే నిజమైన మతము. సత్యమైన మతమునకు లోహముతో చేసిన ఖడ్గము అవసరముండదు.

ఈ దుష్కార్యములే అనుక్షణం ఒక సంస్కర్త రాకను ఆశిస్తున్నాయి. మనము ఇస్లాంలోని అంతర్గత స్థితిని గ్రహించినచో సూర్యునికి గ్రహణం పట్టినట్లు భయంకరమైన స్థితి కనిపిస్తుంది. దాని అధిక భాగమును చీకటి ఆవరించుకొనగా ఇంకా కొద్ది భాగము మాత్రమే మిగిలి వున్నది. ముస్లిముల

ఆచరణ పరిస్థితులు దయనీయంగా వున్నవి. వారి ప్రవర్తనలను ఘోరంగా ప్రభావితం చేసే కొన్ని హదీసులను వారు సృష్టించుకొన్నారు. అవి అల్లాహ్ తఆలా విధించిన చట్టములకు శత్రువులుగా మారినవి. ఉదా॥ అల్లాహ్ తఆలా చట్టము మానవుల కొరకు మూడు రకాల హక్కులను నిర్ణయించెను. నిరపరాధిని హత్య చేయకూడదు. తప్పు చేయనిదే ఒకరి గౌరవమునకు భంగము కలిగించ కూడదు. అక్రమంగా ఒకరి ధనమును తీసుకొనరాదు. కాని కొందరు ముస్లిములు ఈ మూడు హక్కులను ఉల్లఘించినట్లు నేను చూస్తున్నాను. వారొక నిరపరాధిని హత్య చేస్తారు, కాని భయపడరు. వారు అవిశ్వాసులు, ధర్మహీనులని అంటున్న పరమత స్త్రీలను ఏదో ఒక సాకుతో తీసుకొనిపోయి, వశపరచుకొని తమ స్త్రీలుగా మార్చుకొనుట సముచితమని వారి అవివేక మౌల్వీలు తీర్పులు వెల్లడించారు. ఇదే విధంగా అవిశ్వాసుల ధనమును అవినీతి, దొంగతనముతో కాజేయుట సమంజసమే. ఇందులో ఎలాంటి పాపము లేదు. ఏ మతములో ఇటువంటి తీర్పులు వెలువడించే మౌల్వీలు వున్నారో ఆ మతము ఎంత వరకు క్షీణించి పోయినదో గమనించవలసిన అవసరమున్నది. స్వార్థపరులు ఇటువంటి తీర్పులు స్వంతముగా వెల్లడించారు. అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త పేరిట బూటకములాడారు. తెలివి తక్కువ క్రూరులు చేస్తున్న పాపములన్నిటికి ఆయా మౌల్వీలే బాధ్యులు. వారు తోడేల్లు, కాని గొర్రెల రూపంలో వచ్చి మోసము చేస్తారు. వారు విషమే, కాని దివ్యౌషదముగా దర్శనమిస్తారు. వారు ఇస్లాం కొరకు, దైవ ప్రాణుల కొరకు నష్టమునే ఆశిస్తున్నారు. వారి హృదయములో దయ, సానుభూతి లేనే లేదు. కాని తమను తాము బహిర్గతం కానివ్వరు. వారు పుణ్యాత్ముల వస్త్రధారణలో మస్‌జిదులకు వస్తున్నారు, కాని వారి పాపపు అలవాట్లు దాగి వున్నవి. ఇది ఒక దేశ లేక ఒక ప్రత్యేక నగర లేదా ఒక ప్రత్యేక వర్గములోని పరిస్థితి కాదు. మొత్తం ఇస్లాం సమాజములో ఉలమాలు అనబడు, మౌల్వీలు వస్త్రధారణ ధరించే ఒక వర్గమున్నది. తమను అతి సత్యవంతులు, పుణ్యాత్ములని

భావించబడుటకు తమ ముఖములను నాగరికుల వలె మార్చుకుంటారు. కాని వారెవరో, వారి అలవాట్లు ఎట్లున్నవో వారి కర్మలు సాక్ష్యమిస్తాయి. ప్రపంచములో నిజమైన పవిత్రత, స్వచ్ఛమైన ఉదాసీనత వ్యాపించుటను వారు ఇష్టపడరు. ఎందుకనగా ఇందులో వారికి తమ నష్టము కనిపిస్తుంది.

సారాంశమేమనగా ప్రస్తుతం ఇస్లాం పెద్ద కష్టములలో చిక్కు కొని వున్నది. అధిక ఆత్మలు నిర్జీవమైనవి. వాటిలో పుణ్యము వైపు రవ్వంత కదలిక లేదు. మధ్యేమార్గమును వారు పూర్తిగా విడిచి పెట్టారు. వీరిలోని ఒక వర్గీయులు సమాధులను పూజిస్తారు, ఖానా కాబా వలె వాటి చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు. తమ గురువుల ఆత్మలకు అల్లాహ్ తఆలా సర్వాధికారాలు ప్రసాదించినట్లు అవి సర్వాధికారము, శక్తి కలిగివున్నవని భావిస్తున్నారు. అధిక పీఠముల ప్రక్కనే వారి సమాధులు కూడ వున్నవి. తమ అనుయాయులతో పూజలు చేయిస్తారు. వారి మహిమలను ఎవరైనా అడిగినచో ఆ సమాధిలో వున్న వ్యక్తివి వేలాది మహిమలు ఖరాఖండిగా వినిపిస్తారు. కాని సాక్ష్యము ఒక్కటుండదు. సమాధి పూజయే వారి దృష్టిలో ఇస్లాం మూలము. ఇతర ముస్లిములందరిని వారు దుర్మార్గులుగా భావిస్తారు. వీరు అధికమునకు పాల్పడుచున్న వర్గీయులు. వీరికి పోటీగా అల్పమునకు పాల్పడుచున్న మరో వర్గీయులున్నారు. నిరాకరించుటలో వారు హద్దులు దాటారు. దైవమిత్రుత్వమును అటుంచితే వారు ప్రవక్తృత్వమును కూడ తిరస్కరిస్తారు. వారు మహిమలను అసలే విశ్వసించరు. వాటిని వారు ఎగతాళి, అవమానముతో చూస్తారు. సువార్తవాణి గ్రంధకర్త స్వంత ఆలోచనలై వుండును, అతడు ఇటువంటి ఆలోచనలను కల్పించుకొనుటలో సిద్ధహస్తుడై వుండును, తెలివికందని సంపూర్ణ పరోక్ష భవిష్యవాణి అసాధ్యమని పేర్కొంటారు. వారి దృష్టిలో అల్లాహ్ తఆలా తరపున ఎలాంటి సువార్తవాణి అవతరించదు, మహిమకు ఆస్కారమే లేదు, భవిష్యవాణి వాస్తవ రహితమైనది, మృతుల సమాధులు మట్టి దిబ్బలు మాత్రమే, వాటికి ఆత్మతో ఎలాంటి సంబంధముండదు. మృతులు మరల

బ్రతికించబడు విషయము తెలివి తక్కువ కాలము నాటి కథలు. పరలోక చింతన పిచ్చితనము. ప్రపంచమును సంపాదించుటకు కష్టపడుటయే తెలివైన పని. రాత్రింబవళ్లు ప్రపంచములో, ప్రపంచ పనులలో మునిగి తెలుతున్న వారిని అనుసరిస్తూ వారి వలె మారవలెను.

ఈ హెచ్చుతగ్గులు ప్రవక్తృత్వము, పరలోకము గురించి గలవు. ఇవియే గాక ముస్లిముల సామాజిక విషయములలో సైతం హెచ్చుతగ్గులు వున్నవి. మాటలలో గాని, పనులలో గాని, ప్రవర్తనలలో గాని, వివాహములలో గాని, విడాకులలో గాని, లోభితనములో గాని, ఐక్యతలో గాని, కోపములో గాని, కరుణలో గాని, ప్రతీకారములో గాని, క్షమించుటలో గాని మధ్యస్తము లేనే లేదు. సారాంశమేమనగా ఈ జాతిలో విచిత్రమైన తుఫాను ఏర్పడినది. విపరీతమైన మూర్ఖత్వముతో పాటు దుర్మార్గము హద్దులు దాటినది. దైవ ఏకత్వము, మధ్యేమార్గమ నినాదముతో ప్రపంచములో అవతరించిన జాతి పరిస్థితులు ఇలా హద్దులు దాటినచో ఇతర జాతులపై విచారము లేదా ప్రస్తావనకు అవసరమేమున్నది.

క్రైస్తవ జాతికి కేంద్రమైన ప్రాంతములో తెలివి, మేధా శక్తి సామర్థ్యముపై చాలా ఆశలుండెను. కాని ప్రకృతి, తత్వమును చదివి వారు కూడ ధర్మము, దైవ ఏకత్వమును నాశనము చేశారని విచారముతో చెప్పవలసి వస్తుంది. ఒక వైపు చూడగా వారు ప్రాపంచిక విషయములలో గ్రహించుట, ప్రణాళికలు రచించుట, తరచుగా నూతన ఆవిష్కరణలు చేయుటలో శిఖర స్థాయికి చేరుకున్నారు. కాని మరో వైపు చూడగా దైవమును గుర్తించుటలో వారెంతగా దిగజారిపోయారనగా ఒక బలహీన వ్యక్తిని సకల లోకాల సంరక్షకునిగా భావిస్తున్నారు. ప్రపంచ పనులలో ఇంతటి మేధావులై దైవమును గుర్తించుటలో ఇంతటి అవివేకమెలా అని ఆశ్చర్యము కలుగుతుంది. క్రైస్తవులు, ముస్లిములలో అధికము, అల్పములో గల తేడా ఏమిటో అని మనము గ్రహించినచో ప్రజల హక్కులను హరించు వారు ముస్లిములలో ఎక్కువుండగా దేవుని హక్కులను ఉల్లఘించు వారు

క్రైస్తవులలో ఎక్కువ మంది వున్నారని మనకు తెలియును. ఎందుకనగా జిహాద్ విషయములో దొర్లిన పొరపాటు వారి హృదయములను కఠినతరముగా చేసినందున మానవ జాతి పట్ల నిజమైన ప్రేమ వారి హృదయములలో లేదు. అందుకే వారిలోని క్రూరులు అల్ప ఉద్ధేశము కొరకు మానసిక లేదా షైతానీ ఉద్రేకము వలన అమాయక మనిషిని హతమార్చుటకు సిద్ధమైతారు. అగౌరవపరచి, ధనమును దోపిడీ చేయుటకు వెనుకాడరు. ప్రజల ప్రాథమిక హక్కులను హరించి మానవత్వానికే కలంకం తెచ్చారు. అనంతరం మనము క్రైస్తవుల పరిస్థితులను గమనించినచో వారు దైవ హక్కులను ఉల్లంఘించుటలో అన్ని ఎత్తుగడలు వేశారని స్పష్టంగా తెలిసి పోవును. ఒక బలహీన మనిషిని అనవసరంగా దేవుడిగా కీర్తించారు. ఏ లక్ష్యముతో దేవునిగా మార్చారో అది కూడ నెరవేరలేదు. ఏసు క్రీస్తు మరణమును విశ్వసించు చిట్కా పాపము నుండి పవిత్రులుగా మార్చుటకు సరిపోయినచో ఈ చిట్కా ఐరోపా వాసులను ప్రపంచములో లీనమగుట, ప్రస్తావించుటకు కూడ లజ్జ అడ్డుపడుతున్న అక్రమ అశ్లీలత నుండి ఎందుకు పవిత్రులుగా చేయలేక మరింత మునిగి పోయేటట్లు చేసెను. ఐరోపా దేశములు దుష్కార్యములలో ఆసియా దేశముల కంటే తక్కువున్నయా? పనికిరాని ఈ చిట్కా గురించి పునఃపరిశీలన ఎందుకు చేయలేదు. ఇహ లోకములోని కొన్ని రోజుల జీవితము కొరకు ప్రతి వైద్యుడు, రోగి ఒక ఔషధము వాడిన తర్వాత వారం పది రోజులలో స్వస్థత కలగని యెడల ఆ ఔషధమును మార్చి మరో ఉత్తమ మార్గమును ఆలోచిస్తారను సూత్రమును తప్పక పాటిస్తాడు. కాని ఈ ఔషధము నిరుపయోగమని నిరూపితమైనను ఇప్పటి వరకు ఎందుకు మార్చలేదు. 19 వందల సంవత్సరములు గడిచినను ఎలాంటి ప్రయోజనము కలగని స్థితిలో మసీహ్ మరణమును విశ్వసించుటతో మోక్షము కలుగుననే ఆలోచనను గౌరవించ వలసిన అవసరమున్నదా! ప్రస్తుత కాలము వరకు ఎలాంటి స్పష్టమైన ఫలితములు వెలువడకున్నను భవిష్యత్ కాలములో

ప్రపంచములో అందరి కంటే ఎక్కువగా క్రైస్తవులే వ్యభిచారము, పాపముల నుండి దూరముందురని చెప్పగలరా. ఐరోపా దేశములలోని ఏ దేశములో నైనా నివాసముంటున్న వ్యక్తి లేదా ఐరోపాలో పర్యటించిన ప్రతి ఒక్క తెలివిమంతుడు ఐరోపాలోని కొన్ని ప్రాంతాలలో చాలా మంది దృష్టిలో వ్యభిచారము పాపమే కాదనే స్థితి దాదాపు నెలకొని వున్నదని సాక్ష్యమిచ్చును. బహు భార్యత్వం వారి దృష్టిలో నిషేధమైనది, కాని చెడు చూపు నిషేధము కాదు. వాస్తవానికి ఫ్రాన్స్ మొదలగు ప్రాంతములలో తమకు భర్త అవసరం లేదని భావించే స్త్రీలు లక్షల్లో వున్నారు. కావున వీరి కొరకు ఇంజీల్‌లో ఏదో ఒక క్రొత్త సూక్తి అవతరించి వారికి వీటన్నిటిని ధర్మబద్ధము చేసెనని చెప్పవలసి యుండును లేదా మసీహ్ రక్తపు ఔషధము తిరగబడినదని, దావా తప్పుగా తేలినదని మాత్రం తప్పక అనవలసి యుండును. కాని ఈ ఔషధమే అవాస్తవమనే విషయము సత్యము. ఒక వ్యక్తి మరణముతో మరో వ్యక్తి మోక్షము పొందుటకు ఎలాంటి సంబంధము లేదు. దేవుడు మరణించుటలో కాక సజీవముగా వుండుటయే శుభముల న్నిటికి మూలము. సూర్యుడు ఉదయించినప్పుడే వెలుతురు వచ్చును, అస్తమించినప్పుడు కాదు. ఈ ఔషధముతో పాపముల నుండి పవిత్రమగు ధ్యేయం పూర్తి కానప్పుడు దేవుని కుమారుడు ఈ ఉద్దేశముతో తనను తాను నాశనము చేసుకున్న సూత్రము కూడ నిరాధారమై పోయెను. ప్రాణము పోయెను కాని పని కూడ కాలేదనే విషయము మనము దేవునికి అంటగట్ట లేము. మొదటి విషయమేమనగా దేవుడు మరణించుట, అంతమగుట, ప్రతి నష్టము, అవమానమును తన కొరకు స్వీకరించి ఒక స్త్రీ గర్భము నుండి జన్మించ వచ్చుననే విషయము దేవుని ప్రాచీన ప్రకృతి చట్టమునకు విరుద్ధమైనది. ఎందుకనగా గతములో కూడ కొన్ని సార్లు దేవుడు ఈ విధంగా జన్మించెనని అర్థమగుటకు, మనసు నమ్ముటకు ఈ దావాను ఏదో ఒక ఉదాహరణతో నిరూపించ లేదు. ఈ దావాను మానవ మహిమలను మించిన దైవ మహిమలతో సాక్ష్యాలతో సహా

ఋజువు చేయలేదు. అసలు ఏ ఉద్ధేశముతో ఈ విశ్వాసమును కల్పించిరో అది ఏమాత్రం కనిపించలేదు. ప్రపంచములో మానసిక కోరికలను పూర్తి చేయుటకు రెండు అతి పెద్ద పాపములున్నవి. ఒకటి మద్యపానము, రెండవది వ్యభిచారము. ఈ రెండు పాపములలో ఐరోపాలోని అధిక స్త్రీ, పురుషులు పాల్గొంటున్నారనే విషయము నిజము కాదా చెప్పండి. మద్యపానములో ఆసియా దేశములన్నిటి కంటే ఐరోపా ముందున్నదనుట లో ఎలాంటి అతిశయోక్తి లేదని నేను భావిస్తున్నాను. ఐరోపా నగరములలో మద్యపాన దుకాణముల సంఖ్య మన పట్టణములలో వున్నటువంటి అన్ని రకాల దుకాణముల కంటే ఎక్కువున్నది. పాపములన్నిటికి మూలము మద్యపానమని అనుభవముతో తెలుస్తున్నది. ఎందుకనగా అది కొన్ని క్షణాల్లోనే మత్తులోకి దించి రక్తపాతమునకు ధైర్యమిచ్చును. ఇతరత్రా నేరములు, పాపములు దీని అనివార్య విషయములు. మద్యపానము, నిష్టాపరత ఒక చోట వుండలేవని నేను నిజముగా చెప్తున్నాను. దీని దుష్ఫలితములు తెలియని వ్యక్తి బుద్ధిమంతుడు కానే కాడు. ఇందులో వున్నటువంటి మరొక ప్రమాదమేమనగా ఈ అలవాటును మానుకొనుట ప్రతి ఒక్కరికి సాధ్యము కాదు.

మసీహ్ ప్రాణార్పన పాపముల నుండి పవిత్రులుగా చేయలేని యెడల వాస్తవానికి చేయలేక పోయెను కూడ. మరి పాపముల నుండి పవిత్రులగుటకు ఏదైనా చికిత్స వున్నదా లేదా! ఎందుకనగా మలిన జీవితము మరణము కంటే హీనమైనది. ఈ ప్రశ్నకు సమాధానముగా నేను గట్టి దావా చేయడమే కాక నా స్వీయ అనుభవముతో, స్వంతంగా పరీక్షించిన తర్వాత చెప్తున్నాను. మానవుడు పుట్టినప్పటి నుండి నేటి వరకు ఒకే మార్గము పాపము, అవిధేయత నుండి దూరముండుటకు ఋజువైనది. అదేమనగా నమ్మకమైన నిదర్శనములు, ప్రకాశిస్తున్న సంకేతమలతో దైవ దర్శనము కల్పించు జ్ఞానము కలుగుట. దేవుని ప్రకోపమును దహనము చేయు అగ్ని అని స్పష్టమైపోవును. అనంతరం

ప్రతి ఒక్క సంపూర్ణ అభిరుచి దేవునిలోనే వున్నదనే దైవ సౌందర్యము బహిర్గతమగును. అనగా ప్రకోప, ప్రేమపూర్వక తెరలన్ని తొలగిపోవును. దీని వల్లనే మానవ తుచ్ఛ కోరికలకు అడ్డుకట్ట పడును. దీని ద్వారనే ఆసక్తి వున్నను లేక పోయినను ఒక మార్పు మనిషిలో కలుగును. ఈ సమాధానము విని మేము దేవుణ్ణి విశ్వసించమా? మేము దేవునితో భయపడమా, అతనిని ప్రేమించమా? అని ఎందరో అడుగవచ్చును. కొందరు వ్యక్తులు తప్ప ప్రపంచ వాసులందరు దేవుణ్ణి నమ్మరా? అటులైనచో వారు వివిధ రకాల పాపములు ఎందుకు చేస్తున్నారు, అనేక రకాల నేరములు, దుష్కార్యములకు ఎందుకు పాల్పడతున్నారు? దీనికి సమాధానమేమనగా విశ్వాసము వేరే, విజ్ఞానము వేరే విషయము. విశ్వాసుడు పాపము నుండి దూరముంటాడని కాక సంపూర్ణ విజ్ఞాని పాపము నుండి దూరముంటాడనేది మా ఉపన్యాస ఉద్దేశము. అనగా దైవ ప్రకోప రుచితో పాటు దైవ ప్రేమను సైతం చూచిన వ్యక్తి. షైతాన్‌కు సంపూర్ణ జ్ఞానము లభించినను అతడు అవిధేయుడెందుకైనాడని ఎవరైనా అనవచ్చును. దీనికి సమాధానమేమనగా పుణ్యాత్ములకు ప్రసాదించబడు సంపూర్ణ జ్ఞానము అతనికెన్నడు లభించలేదు. పరిపూర్ణ దశకు చేరిన విద్యతో తప్పక ప్రభావితమగుట మానవ స్వభావములో గలదు. వినాశనము తన భయంకర ముఖము చూపినప్పుడు అతడు దానికి ఎదురుగా పోలేడు. కాని మంచితనముతో నమ్ముటయే విశ్వాస వాస్తవము. కాని ఆ నమ్మిన విషయమును తిలకించుట విజ్ఞాన వాస్తవమగును. సారాంశమేమనగా పగలు రాత్రి ఏక కాలములో ఏకమగుట అసాధ్య మైనట్లే విజ్ఞానము, పాపము రెండు ఒకే హృదయములో ఏకమగుట అసంభవము.

ఒక వస్తువు ప్రయోజనమైనదని ఋజువైనచో తక్షణమే దాని వైపు ఆసిక్త కలుగుట, నష్టము కలిగించునదని తేలినచో మనసు దాని పట్ల భయపడునని ప్రతి రోజు మీకు కలుగుతున్న అనుభవము. ఉదా॥

తన చేతిలో వున్న వస్తువు విషమని తెలియని వ్యక్తి తియ్యటి వస్తువని లేదా లాభదాయకమైనదని భావించి ఒక తులం లేదా రెండు తులాలు ఒకే సారి తినే అవకాశమున్నది. కాని ఇది విషమనే అనుభవమున్న వ్యక్తి అందులోని ఇసుమంత కూడ వినియోగించడు. ఎందుకనగా దానిని తినగానే ప్రాణాలు గాలిలో కలిసిపోవునని అతనికి తెలుసు. ఇదే విధంగా దేవుడున్నాడని మానవునికి కచ్చితముగా తెలిసినప్పుడు అన్ని రకాల పాపములు అతని దృష్టిలో శిక్షించదగ్గవని ఉదా॥ దొంగతనము, రక్తపాతము, వ్యభిచారము, దౌర్జన్యము, అన్యారాధన, అబద్ధము, అసత్య సాక్ష్యమిచ్చుట, గర్వము, దర్పనము, అత్యాచారము, కుట్ర, నిందారోపణ, మోసము, వాగ్దాన భంగము, నిర్లక్ష్యము, అలక్ష్యముతో జీవితము గడుపుట, దేవుని కృతఘ్నుత, దేవునితో అభయం, అతని దాసుల పట్ల సహకరించక పోవడం, భయపడు హృదయముతో దేవుణ్ణి స్మరించకపోవడం, ఐశ్వర్యము, ప్రాపంచిక అభిరుచులలో పూర్తిగా మునిగి తేలుట, నిజమైన వరప్రదాతను మరచిపోవుట, దుఆ, నిరాడంబరతను పూర్తిగా వీడుట, విక్రయ సరుకులను కల్పితము చేయుట లేదా తూకం తగ్గించుట లేదా మార్కెట్ ధర కంటే తక్కువకు విక్రయించుట, తల్లిదండ్రులకు సేవలే చేయకపోవడం, భార్యలతో మంచిగా వ్యవహరించక పోవడం, భర్త పట్ల సంపూర్ణ విధేయత చూపకపోవడం, పర స్త్రీలు, పురుషులను చెడు చూపుతో చూచుట, అనాథలు, పేదలు, బలహీనులు, పీడితులను ఖాతరు చేయక పోవడం, పొరుగువారి హక్కులను చెల్లించక వారిని బాధ పెట్టడం, తమ పెత్తనమును నిరూపించుకొనుటకు ఇతరులను ఎగతాళి చేయుట, ఇతరులను అవమానకరమైన వాక్యములతో ఎగాతాళి చేయుట లేదా అగౌరవ పరచుటకు వారి శారీరక విషయములను ప్రస్తావించుట లేదా అతనికి ఎగతాళి పేరు పెట్టుట లేదా అతనిపై నింద మోపుట లేదా నవూజుబిల్లాహ్ అసత్య దైవ ప్రవక్తృత్వ, సందేశహర దావా లేదా తనను అల్లాహ్ తఆలా పంపినాడని చెప్పుకొనుట లేదా దైవ ఉనికిని నిరాకరించుట లేదా

న్యాయమూర్తి అయిన చక్రవర్తికి ఎదురుగా తిరగుబాటుకు పాల్పడుట, దుష్టత్వముతో దేశములో దుష్చర్యలకు పాల్పడుట ఇవన్నియు పాపములు. వీటికి పాల్పడినచో తప్పక శిక్ష పడునని నమ్మకము కలిగినచో ప్రజలు తామే  స్వయంగా వాటిని విడిచి పెట్టెదరు.

బహుశః ఎవరైనా అపోహకు గురై అల్లాహ్ తఆలా వున్నాడని తెలిసినను, పాపములకు శిక్ష పడునని ఎరిగినను మాతో పాపములు జరుగుతున్నందున మాకు మరొక మార్గము అవసరమున్నదని ప్రశ్నించ వచ్చును. ఇంతకు ముందు ఇచ్చిన సమాధానమే దీనికి సమాధానము. పాపమునకు పాల్పడగానే పిడుగు వలె మీపై శిక్షపు అగ్ని పడునని మీకు సంపూర్ణ అవగాహన వున్నచో మీరు పాపములకు పాల్పడే ధైర్యం చేయుట అసాధ్యము. ఈ తత్వమును ఏ రకంగాను ఖండించలేరు. ఎక్కడెక్కడ శిక్ష పడునని మీకు పరిపూర్ణ నమ్మకమున్నదో అక్కడ మీరు ఈ నమ్మకమునకు విరుద్ధంగా వ్యవహరించ లేరు. సరే చెప్పండి! మీరు అగ్నిలో తమ చెయ్యి పెట్టగలరా! పర్వత శిఖరము నుండి మీరు స్వయంగా క్రింద పడగలరా! మీరు బావిలో పడగలరా! నడుస్తున్న రైలు బండికి అడ్డంగా మీరు పడుకోగలరా! మీరు పులి నోట్లో తమ చెయ్యి పెట్టగలరా! పిచ్చి కుక్క ముందు మీరు మీ కాలు పెట్టగలరా! భయంకరమైన పిడుగు పడుతున్న చోట మీరు నిలబడగలరా! దూలం విరిగి పడుతున్న ఇంటిని లేదా భూకంపముతో భూమి కుచించిపోతున్న భూభాగమును మీరు త్వరగా విడిచి పోరా! ఒక విషపూరితమైన సర్పమును తమ మంచముపై చూచి వెంటనే క్రిందికి దూకని వారు మీలో ఎవరున్నారు? తాను నిద్రిస్తున్న భవనము దహనమగుతున్నట్లు చూచి మొత్తం సామాగ్రిని విడిచి బయటకు పారిపోని వ్యక్తి మీలో వున్నట్లయితే ఒక్క పేరు చెప్పండి. మీరిలా ఎందుకు చేస్తారో చెప్పండి. నష్టము కలిగించే ఈ వస్తువుల నుండి మీరెందుకు దూరము వెళ్తున్నారు. కాని నేనింత వరకు వ్రాసిన పాపముల నుండి మీరు దూరము కాకపోవడానికి కారణమేమి? ఒక వివేకి పూర్తిగా ఆలోచించి

తెలివినుపయోగించిన తర్వాత చెప్పే సమాధానమేమనగా ఈ రెండు పరిస్థితులలో జ్ఞానపరంగా వ్యత్యాసమున్నది. అనగా దేవుని పాపములలో అధిక మానవుల జ్ఞానము అల్పముగా నున్నది. వారు పాపములను తప్పుగా భావిస్తారు కాని పులి, సర్పము వలె కాదు. ఈ శిక్షలు తప్పక పడునని వారి హృదయములలో కొంత అపనమ్మకమున్నది. తుదకు దేవుడు కూడ ఉన్నాడా లేడా అనే సందేహము కూడ ఉన్నది. ఒక వేళ వున్నను మరణించిన తర్వాత ఆత్మ బ్రతికించబడునా లేదా అనే సందేహమున్నది. బ్రతికి వున్నను ఈ నేరములకు శిక్ష పడునో లేదో అనే అనుమానము కూడ గలదు. నిస్సందేహంగా వారికి తెలియకుండానే ఇదే ఆలోచన అనేకుల హృదయములలో దాగి ఉన్నది. కాని నేను ఉదాహరణగా ప్రస్తావించిన ప్రమాదకరమైన సందర్భముల నుండి వారు దూరంగా ఎందుకుంటున్నారనగా వాటి దగ్గరికి పోయినచో మేము మరణిస్తామని వారందరికి నమ్మకమున్నది. అందుకే వారు వాటికి దూరంగా ఉంటారు. ఇటువంటి ప్రాణాంతక వస్తువులు అనుకోకుండా దగ్గరికి వచ్చినచో కేకలు పెడుతూ దూరము పారిపోతారు. అసలు వాస్తవమేమనగా ఆయా వస్తువులను చూచినప్పుడు వాటి వినియోగము ప్రాణాంతకమని మానవునికి కచ్చితమైన జ్ఞానమున్నది. కాని ధార్మిక విషయములలో అటువంటి కచ్చితమైన జ్ఞానము లేక కేవలం అపోహ గలదు. అచట కనపడుతుంది, ఇచట కథ మాత్రమే. కనుక కథలతో మాత్రమే పాపములు ఎన్నడు దూరము కావు. నేను సత్యా సత్యముగా చెప్తున్నాను ఒక్క మసీహ్ కాదు వెయ్యి మంది మసీహ్‌లు శిలువపై మరణించినను మీకు స్వచ్ఛమైన మోక్షము లభించదు. ఎందుకనగా సంపూర్ణ భయము లేదా పరిపూర్ణ ప్రేమ పాపము నుండి విడిపించును. కాని మసీహ్ శిలువపై మరణించు విషయము స్వతహాగా అబద్ధమైనది. పాపములకు అడ్డుకట్టు పడుటకు దీనికి ఎలాంటి సంబంధమే లేదు. ఈ ప్రకటన అంధకారముతో కూడినది. అందుకు ఎలాంటి అనుభవ సాక్ష్యము లేదు. మసీహ్ ఆత్మహత్యకు ఇతరుల

పాపములు క్షమించబడుటకు ఎలాంటి సంబంధము లేదు. ఇహలోకము లోనే మానవుడు పాప నరకముతో విముక్తి చెందుటయే నిజమైన మోక్ష తత్వము. ఇటువంటి కథలతో మీరు నరకము నుండి మోక్షము పొందినారా గ్రహించండి. లేదా ఎలాంటి సత్యము లేని లేదా నిజమైన మోక్షముతో ఎలాంటి సంబంధము లేని ఈ పనికిరాని కథల వలన ఎవరైనా మోక్షము పొందినారా. దేవుని దర్శనము లభించే స్వచ్ఛమైన పవిత్రత, పాపముల పట్ల అనాసక్తి ఏర్పడుట ఈ కథల వలన ఎవరికైనా లభించిందో తూర్పు, పడమరలో అన్వేషించండి. స్వర్గము లభించినచో సత్యపు ఆనందములు మొదలగును. మానవుని ఆత్మ నీటి వలె కరిగి అల్లాహ్ ఆస్థానములో పడును. ఆకాశము నుండి ఒక కాంతి అవతరించి తుచ్ఛ చీకటి మొత్తం మాయమైపోవును. ఎలాగనగా పగటి పూట మీరు నలు వైపుల కిటికీలను తెరిచినచో సహజ చట్టము ప్రకారము వెంటనే సూర్య కాంతి మీ గృహము లోకి ప్రవేశిస్తున్నట్లు మీరు చూస్తారు. కాని మీరు కిటికీలు మూసుకున్నచో కేవలం సామెతలు లేదా కథల వలన ఆ కాంతి మీ ఇంట్లోకి ప్రవేశించదు. మీరు కాంతి పొందగోరినచో మీరు మీ స్థలము నుండి లేచి కిటికీలను తప్పక తెరచవలసి వుండును. అప్పుడు కాంతి దానంతట అదే మీ గృహములోకి ప్రవేశించి దానిని ప్రకాశింప చేయును. నీటిని ఊహించి ఎవరైనా తమ దాహమును తీర్చుకొనుగలరా! కానే కాదు. అతి వ్యాకులతతో నీటి చెలిమ వైపు పరుగెత్తి అక్కడికి చేరుకొని ప్రాణదాత అయిన నీటిపై తమ పెదవులను పెట్టినప్పుడే అక్కడి తియ్యటి నీటితో ఆతడు దాహము తీర్చుకొనగలడు.

నమ్మకము వల్లనే మీరు పాపపు మంట, నొప్పితో దూరము కాగలరు. ఆ నీటితోనే మీ దాహము తీరును. ఆకాశము క్రింద పాపము నుండి పవిత్రులగుటకు ఇది తప్ప మరో మార్గము లేనే లేదు. పాపము నుండి ఏ శిలువ విడిపించలేదు. ఏ రక్తము మిమ్ములను మనో కోరికల నుండి నివారించ లేదు. ఈ విషయములకు నిజమైన మోక్షముతో ఎలాంటి

బంధము, సంబంధము లేదు. వాస్తవాలను గమనించండి. సత్యములను గ్రహించండి. ప్రాపంచిక విషయములను పరీక్షించనట్లే ఈ విషయములను కూడ పరీక్షించండి. అప్పుడు మిమ్ములను తుచ్ఛ అంధకారము నుండి విడిపించుటకు నిజమైన నమ్మకము లేనిదే ఎలాంటి జ్యోతి లేదని మీకు అవగతమగును. సంపూర్ణ అనుభవమైన పరిశుద్ధ నీరు తప్ప మీలోని మలినములను ఎవరు శుభ్రము చేయలేరు. స్వయంగా ప్రాణదాత అయిన నీటిని చూడనిదే మీ మంట, బాధ దూరము కాదు. ఇది కాక ఇతరత్రా ఉపాయములు మీకు తెలుపుతున్న వ్యక్తి అసత్యుడు. దీనిని విడిచి మరో రకమైన చికిత్స చేయదలచిన వ్యక్తి మూర్ఖుడు. వారు మీకు కాంతిని ఇవ్వలేక మరింత చీకటి బొందలో మిమ్ములను పడేస్తున్నారు. వారు మీకు తియ్యటి జలము అందించక మీ బాధ, మంటను మరింత పెంచుతున్నారు. నమ్మక ఆహారముతో స్వయంగా మీలో పుట్టిన రక్తము తప్ప మరే రక్తము మీకు లాభదాయకము కాదు. సత్యముపై సహనము పాటించు సన్మార్గ శిలువ తప్ప మరే శిలువ మీకు మోక్షము ప్రసాదించదు. మీరు కాంతితోనే చూడగలరు తప్ప మరే సాధనముతో చూడ లేరని మీరు కండ్లు తెరిచి చూడండి. సత్పథము ద్వారనే మీరు గమ్యమునకు చేరగలరు తప్ప మరో మార్గముతో చేరుకోలేరు. ప్రాపంచిక విషయములకు మీరు దగ్గరగా ధార్మిక విషయములకు మీరు దూరంగా ఉన్నారు. కావున సమీపములో వున్న విషయముల గురించియే ఆలోచించండి, వాటిని ఆలోచించి దూరమున్న విషయములను వాటి ప్రకారము గమనించండి. ఎందుకనగా అతడే (అల్లాహ్)యే ఈ రెండు చట్టములను సృష్టించెను. కండ్లు లేనిదే చూడగలిగిన లేదా చెవులు లేనిదే వినగలిగిన లేదా నాలుక లేనిదే మాట్లాడగలగిన వారు మీలో ఎవరైనా ఉన్నారా! ఇదే చట్టముతో మీరు ఆధ్యాత్మిక విషయములలో ఎందుకు ప్రయోజనము పొందరు. కండ్లు వుండగా అతి లోతైన లోయకు దగ్గరగా మీరు నిలబడగలరా! చెవులు వుండగా దొంగలు వస్తున్నారని మీకు వినబడుతున్న శబ్దముతో మీరు

భయపడరా! చేదు, తియ్యదనాన్ని సూచించు నాలుక వుండగా మీరు మీ నాలుకను కత్తిరించు, మీ జీర్ణాశయమును చెడగొట్టు, వాంతులు చేయించు, శరీరము వాచిపోవు, తుదకు ప్రాణము బలిగొను చేదు, విషపూరిత వస్తువులనే మీరు భుజించగలరా! ఈ అవయవముల ద్వారనే మీరు అర్థము చేసుకోండి. అనగా మీరు ఆధ్యాత్మికంగా ఆధ్యాత్మిక జీవితము కొరకు దుష్ట మార్గముల దుష్టత్వమును మీకు చూపించుటకు ఒక కాంతి అవసరమున్నది. దొంగలు, దోపిడీదారుల రహదారి నుండి మిమ్ములను దూరముంచుటకు మీకొక పిలుపు రావలసి వున్నది. చేదు, తియ్యటి, విషము, ఔషధములోని తేడాను మీకు తెలుపుటకు మీకొక రుచి లభించవలెను. వినాశనము నుండి తప్పించుకొనుటకు మీరీ విషయములను అడగవలెను. మీరు కాంతిని పొందనిదే కేవలం అంధులుగా వుండి ఒక రక్తము వలన మోక్షము పొందుట అసాధ్యము. మోక్షము అనేది మరణించిన తర్వాత మాత్రమే లభించు వస్తువు కాదు. నిజమైన, స్వచ్ఛమైన మోక్షము ఇహలోకములోనే లభించును. హృదయములపై అవతరించే ఒక కాంతి అది. ఏ బొందలు నాశనము చేయునో చూపించును. సత్యము, వివేక మార్గమును అనుసరించండి. దాని వలన అల్లాహ్‌ను పొందగలరు. హృదయములలో వేడిని పుట్టించుకోండి తద్వారా సత్యము వైపు అడుగు వేయగలరు. చలనము లేకుండా పడి వున్న హృదయము దురదృష్టకరమైనది. నిరాశతో వున్న మనసు దౌర్భాగ్య మనసు. ప్రకాశించని తెలివి నిర్జీవమైనది. బావిలో ఖాళీగా పడి నిండుగా పైకి వచ్చే బకీటు కంటే మీరు వెనుకుండకుము. నీళ్లు నిలువని జల్లెడ లక్షణమును మీరు అలవర్చుకోకండి. ఎందుకనగా నీళ్లు ఒక మార్గము నుండి వచ్చి మరో మార్గమున పడి పోవును. ప్రాపంచిక కోరికల జ్వరములోని విషపూరిత వేడి దూరమగుటకు ఆరోగ్యవంతులుగా అగుటకు ప్రయత్నించండి. దాని వలన కండ్లలో కాంతి వుండదు, చెవులు మంచిగా వినలేవు, నాలుకలో రుచి చూడు శక్తి వుండదు.

చేతులలో బలము, కాళ్లలో శక్తి వుండదు. ఒక బంధము ఏర్పడుటకు మరొక బంధమును ఏర్పరచుకోండి. ఒక వైపు హృదయమును మూసివేయండి, తద్వారా మరో వైపు హృదయము తెరుచుకొనును. భూమిలోని మలినమైన కీటకమును వీడండి, తద్వారా మీకు కాంతులీనుతున్న వజ్రము ఆకాశము నుండి లభించును. ఆదమ్ ఏ దైవ శక్తితో పుట్టించబడెనో అదే చెలిమ వద్దకు మీరు తిరిగి చేరండి, తద్వారా మీ తండ్రికి లభించినట్లే అన్నిటిపై మీకు రాజరికము లభించును.

పగలు గడిచిపోయినది. అసర్ సమయమిది. సమయం సుమారు నాలుగు గంటలవుతుంది. రాత్రి కాబోతున్నది. సూర్యుడు అస్తమించబోతున్నాడు. చూడదలచినచో ఇప్పుడే చూడండి. తర్వాత చూడలేరు. ప్రయాణము మొదలు పెట్టకముందే రాళ్లు, రప్పలు కాక భుజించుటకు మంచి మంచి వస్తువులను సర్దుకోండి. ధరించుటకు ముళ్లు, కట్టె పుల్లలు కాక దుస్తులను సమకూర్చుకోండి. బాలుడు జన్మించక ముందే స్థన్యములో పాలు పుట్టించిన దేవుడే మీ కొరకు మీ కాలములో మీ దేశములలోనే .... తల్లి వలె తన ఛాతి నుండి మీకు పాలు త్రాగించుటకు ఒకరిని పంపెను. అతడే మీకు సూర్యుని కంటే ఎక్కువ ప్రకాశించు, మద్యము కంటే ఎక్కువ ఆనందము ప్రసాదించు నమ్మకపు పాలు త్రాగించును. మీరు నిర్జీవముగా కాక సజీవముగా ఉన్నచో ఈ ఛాతి వైపు పరుగెత్తండి. దానిచే మీరు తాజా పాలు త్రాగుదురు. మలిన గాలుల వలన దుర్వాసన పట్టిన, బాసీ పోయిన పాలను తమ పాత్రల నుండి పడవేయండి. దానిలో మీకు కనిపించని కీటకములు తిరుగుచున్నవి. అవి మీకు కాంతిని ప్రసాదించక లోనికి ప్రవేశించగానే మీ ఆరోగ్యమును చెడగొట్టును. ఎందుకనగా ఇప్పుడవి పాలు కాదు, విషమైనవి. ప్రతి తెల్లటి వస్తువును ప్రశంసించదగినదని భావించకండి. ఎందుకనగా కొన్ని నల్లటి వస్తువులు తెల్లదాని కంటే మేలైనవిగా ఉండును. ఉదా॥ నల్లటి కేశములు యవ్వన శక్తిని సూచించగా తెల్ల వెంట్రుకలు వృద్ధాప్యము, బలహీనతకు

సూచికగును. ఇదే విధంగా దర్శన నిమిత్తం చేసిన సత్కర్మల మెరుపు ఏ విధంగాను పనికి రాదు. సాదా మనస్తత్వం కలిగిన పాపి అంతకంటే మంచోడు. కుట్రలకు పాల్పడి తన పాపమును దాచడు. అతడు దేవుని క్షమాపణకు అతి దగ్గరగా వున్నాడని నేను నిజముగానే చెప్తున్నాను. వాస్తవరహిత వస్తువులను నమ్మకండి. స్వచ్ఛమైన కాంతి రహిత లేదా పవిత్ర తత్వము లేని వస్తువులన్ని వినాశనమునకు దారి తీయును. మీరు మీ హృదయముల కోరికలను అంచనా వేసి ఏ విధంగా మనము పాపము నుండి దూరము కాగలమో, అందుకు అవి ఏమి ఆశిస్తున్నాయో తెలుసుకోండి.

ఈ చికిత్స మనకు తగినదని, సరిపోతుందని వారి మనసు సూచిస్తుందా! మసీహ్ మరణము పాపములు చేయకుండా భయపెట్ట గలదని ఎవరైనా అంగీకరిచంగలరా! ఇంకా నిర్భయముగా చేస్తుందని అనుభవము ద్వారా తెలుస్తున్నది. ఎందుకనగా మసీహ్ మరణమును నమ్ముకున్న వ్యక్తి తన పాపములకు పరిహారము చెల్లించబడెనని భావిస్తాడు. కాని పాపముల విషము గురించి తెలిసిన వ్యక్తి పాపమునకు పాల్పడడు. ఎందుకనగా అతడు ఇందులో తన వినాశనమును చూస్తాడు. ఇటువంటి జ్ఞానము మీకు బోధించుటకు అల్లాహ్ తఆలా తరపున ఒకడు అవతరించబడెను. తద్వారా మీ హృదయములు అల్లాహ్ తఆలాను దర్శించవచ్చును. దుష్టత్వ విషమును చూడవచ్చును. అప్పుడు మానవుడు పులి నుండి దూరము పారిపోయినట్లే మీరు స్వయంగా పాపము నుండి దూరము పరుగెత్తుతారు. అతని బోధన, అతని సంకేతములను ప్రపంచములో వ్యాపింపచేయుటయే ఈ పుస్తక కర్తవ్యము. తద్వారా శిలువ, మసీహ్ మరణములో మోక్షమును అన్వేషిస్తున్న వారు స్వచ్ఛమైన మోక్షపు చెలిమను చూడగలరు. ఒక భాగము నీళ్లు 20 భాగములు బురద, మలినమున్న నీళ్లతో నిజమైన మోక్షము లభించదు. హృదయములను పరిశుభ్రము చేయు నీరు తగిన సమయములో ఆకాశము నుండి దిగను.

దానితో నిండుగా ప్రవహించు కాలువ బురద, మలిన నీటితో శుభ్రమగును. తద్వారా ప్రజలు దాని పరిశుభ్రమైన చక్కటి నీటిని వినియోగిస్తారు. కాని ఎండిపోయిన లేదా కొన్ని నీళ్లు మాత్రమే దానిలో నిలిచి వున్న దుర్వాసన పట్టిన నీటిలో అటువంటి పరిశుభ్రత, అభిరుచి వుండదు. అందులో చాలా వరకు బురద చేరిపోవును. అనేక పశువులు అందులో మలమూత్రాలు విసర్జించును. ఇదే విధంగా ఏ హృదయమునకు జ్ఞానము ప్రసాదించబడెనో, నమ్మకము నొసంగబడెనో అది నీటితో నిండి పంటపొలాలన్నిటిని సశ్యశ్యామలం చేయునటువంటి కాలవ. దాని పరిశు భ్రమైన, చల్లటి నీరు హృదయములకు మనశ్శాంతి కలిగించును. కాలేయముల మంటను దూరము చేయును. అతడు స్వయంగా పవిత్రుడే కాక ఇతరులను పవిత్రులుగా చేయును కూడ. ఎందుకనగా హృదయముల తుప్పును దూరము చేయు, పాపము పట్ల ద్వేషమును కలిగించు వివేకము, తెలివిని అతడు ప్రసాదించును. కాని బురద కలిసి వున్న, కొద్ది నీటితో ఎవరైనా ప్రాణులకు లాభము అందించ లేరు, తమను తాము కూడ శుభ్రపరచుకోలేరు. ఇంకా సమయమున్నందున లేచి నమ్మకపు నీటిని అన్వేషించండి. అది మీకు లభించును. అధిక నమ్మకముతో ఒక నది వలె ప్రవహించండి. అన్ని రకాల అనుమానము, సందేహపు మలినము నుండి పవిత్రులై పాపము నుండి దూరము వెళ్లండి. ఈ నీరే పాపపు అవశేషములను కడిగి వేయును. మీ యద పలుకను శుభ్రము చేసి దైవ సంకేతములకు సిద్ధ పరచును. నమ్మకపు పరిశుభ్ర నీటితో దానిని కడగనిదే మీరు మనో కోరికలను ఈ పలుక నుండి కడిగి వేయుము. ప్రయత్నించండి తద్వారా మీరు అనుగ్రహింపబడదురు. అన్వేషించండి మీకు లభించును. హృదయములను నిర్మలముగావించండి తద్వారా ఈ విషయములను అర్థము చేసుకోగలరు. ఎందుకనగా కఠిన మనస్కుడు వాస్తవమును అర్థము చేసుకోలేడు. దైవ వైభవము మీ హృదయములో ఏర్పడనిదే, ఆ సజీవ దేవుని ప్రకోపము మీరు చూడనిదే, అతని అధికార శక్తి మీకు తెలియనిదే,

నమ్మకపు కాంతితో హృదయము నిండనిదే మరో మార్గము ద్వారా మీరు పాపము నుండి నిజమైన ద్వేషము పొందగలరని భావిస్తున్నారా! ఎన్నటికి కాదు. ఒక్కటే మార్గమున్నది, దేవుడు ఒక్కడే, చట్టము కూడ ఒక్కటే వున్నది.

*(రీవ్యూ ఆఫ్ రిలీజియన్స్ ఉర్దు సంపుటి:1 నం:1 పుట 9-30 ముద్రణ జనవరి 1902)*

☆ ☆ ☆